# హరిలాల్ గాంధీ

## మహాత్ముడి పెద్ద కొడుకు జీవితకథ

చందూలాల్ భాగుభాయి దలాల్

గుజరాతీ నుంచి ఇంగ్లీషులోకి
త్రిదీప్ సుహృద్

ఇంగ్లీషు నుంచి తెలుగు అనువాదం
వాడ్రేవు చినవీరభద్రుడు

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | కృతజ్ఞతాసమర్పణ | 11 |
| | అనువాదానికి ముందుమాట: రామచంద్ర గాంధీ | 14 |
| | అనువాదకుడి ముందుమాట: త్రిదీప్ సుహృద్ | 17 |
| | ముందుమాట: స్వామి ఆనంద్ | 28 |
| | తొలిపలుకు: చందులాల్ భాగుభాయి దలాల్ | 32 |
| 1. | బాల్యం, వివాహం | 43 |
| 2. | దక్షిణాఫ్రికాలో 'బాలగాంధి' | 56 |
| 3. | హరిలాల్ ఇల్లు వదలిపెట్టాడు | 67 |
| 4. | అహ్మదాబాదులో చదువు | 82 |
| 5. | కలకత్తాలో నివాసం, గులాబ్ మరణం | 94 |
| 6. | గాంధీజీ, ఆయన కోడలూ | 107 |
| 7. | కలకత్తాలో వ్యాపారిగా | 113 |
| 8. | పిల్లల గురించి పాట్లు | 129 |
| 9. | వ్యసనానికి బానిసగా | 140 |
| 10. | మనసు మారిందా? | 148 |
| 11. | మతం మార్పిడులు | 165 |
| 12. | చివరి సంవత్సరాలు, నిష్క్రమణ | 183 |
| | అనుబంధాలు | 195 |
| | రిఫరెన్సులు | 247 |
| | ఒక తండ్రి, ఒక కొడుకు, జవాబు లేని కొన్ని ప్రశ్నలు: వాడ్రేవు చినవీరభద్రుడు | *249* |

# 1. బాల్యం, వివాహం

హరిలాల్ మోహన్‌దాస్ గాంధీ గాంధీజీ పెద్దకొడుకు[1]. అతడికి ముగ్గురు తమ్ముళ్లున్నారు – మణిలాల్, రామదాస్, దేవదాస్. అతడికి అక్కచెల్లెళ్లెవరూ లేరు. అతడికన్నా ముందు అతడి తల్లిదండ్రులకి ఒక శిశువు పుట్టిందికానీ పుట్టిన రెండుమూడు రోజులకే మరణించింది. ఆ శిశువు ఆడోమగో మనకు తెలియదు.

హరిలాల్ తల్లిపేరు కస్తూర్బా. అతడి తల్లిదండ్రులమధ్య వయోభేదం అంత చెప్పుకోదగ్గదికాదు. అతడి తల్లి కస్తూర్బా అతడి తండ్రి గాంధీకన్నా ఆరునెలలు పెద్దదని కూడా కొందరంటారు. అతడు పుట్టేటప్పటికి అతడి తల్లిదండ్రులకి సుమారు పందొమ్మిదేళ్ల వయస్సు ఉంటుంది.

అతడు కచ్చితంగా ఏ తేదీన పుట్టాడన్నది తెలుసుకోవడం సాధ్యంకాలేదు. 1888 ఆగస్టు 10వ తేదీన గాంధీజీ ఉన్నతవిద్య కోసం ఇంగ్లాండు వెళ్లడానికి రాజ్‌కోట్ వదలిపెట్టారు. ఆ సమయానికాయన నెలల పసికందును కస్తూర్బా దగ్గర విడిచి వెళ్లారు. కాబట్టి హరిలాల్ అప్పటికన్నా ముందే పుట్టి ఉన్నాడు. 1925 జూన్ 18న హరిలాల్‌కు 36 ఏళ్లు వచ్చాయని గాంధీజీ *యంగ్ ఇండియా*లో రాశారు. 1888 ఆగస్టు 10 నాటికి అతడు నెలల పసికందు అనుకున్నట్లయితే అతడు ఆ ఏడాదే[2] జూన్ ప్రాంతంలో పుట్టి ఉంటాడని మనం ఊహించవచ్చు.

అతడు రాజ్‌కోట్ లోనే బహుశా గాంధీ కుటుంబం స్వగృహంలోనే పుట్టాడు. రెండు మూడు రోజులకే మరణించిన తొలిశిశువు కూడా ఆ ఇంట్లోనే పుట్టింది. పిల్లల్ని కనటానికి స్త్రీలు తమ పుట్టింటికి వెళ్లడమనేది ఒక సాధారణ ఆచారం. అలా చూసినట్లయితే హరిలాల్ గాంధీల స్వగృహంలో రాజ్‌కోట్‌లో జన్మించడమనేది అసాధారణ విషయమే.

గాంధీ రాజ్‌కోట్ వదలి అగస్టు 1888లో ఇంగ్లాండు వెళ్లారు. తన చదువును పూర్తి చేసుకున్నాక ఆయన 1891 జూలై 5న ముంబయి చేరుకున్నారు. ఇంగ్లండు

## 2. దక్షిణాఫ్రికాలో 'బాలగాంధి'

పెళ్లైన మూన్నెళ్ల తరువాత హరిలాల్ దక్షిణాఫ్రికా వెళ్లాడు. గులాబ్ బెహెన్ భారతదేశంలోనే ఉండిపోయింది. అతను గాంధీజీ బంధువు కుశాల్‌చంద్ అనే ఆయన దగ్గర పదిపౌండ్లు అప్పు తీసుకుని ఓడమీద డెక్ యాత్రికుడుగా టిక్కెట్టు కొనుక్కున్నాడు. ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. 1906 సెప్టెంబరు లేదా అక్టోబరు ప్రాంతానికి అతడు దక్షిణాఫ్రికా చేరాడు.[1] గాంధీజీ అతణ్ణి సంతోషంగా స్వాగతించారు.

హరిలాల్ గులాబ్‌ల వివాహవిషయంలో తన అభిప్రాయాన్ని పక్కనపెట్టేయడం గాంధీజీకి నచ్చలేదు. అదీకాక ఆ పెళ్లిమీద తన పెద్దన్నయ్య లక్ష్మీదాస్ చాలానే డబ్బు ఖర్చు పెట్టాడని కూడా ఆయనకి తెలిసింది. లక్ష్మీదాస్ గాంధీజీని కూడా కొంతసొమ్ము పంపించమని అడిగాడుకానీ గాంధీజీ తాను డబ్బు పంపలేనని చెప్పాడు. హరిలాల్ దక్షిణాఫ్రికా చేరిన తరువాత 1907 ఏప్రిల్ 20న ఆయన లక్ష్మీదాస్‌కు రాసిన ఉత్తరంలో 'ఇక హరిలాల్ వివాహం ఎలానో అయిపోయింది[2] కాబట్టి నేను అందుకు వ్యతిరేకంగా చెప్పేదేమీ లేదు. అలాగని ఆ వివాహం గురించి నేను సంతోషించానని కూడా చెప్పలేను'[3] అని రాశారు.

ఆ విధంగా హరిలాల్ గులాబ్‌ల వివాహం గాంధీజీని నిరాశపరిచింది. అయితే ఒకసారి పెళ్లంటూ జరిగిపోయాక ఇక దానిగురించి ఆలోచించకూడదను కున్నారాయన.

హరిలాల్ జొహన్నస్‌బర్గ్‌లో గాంధీజీ కార్యాలయంలో చేరాడు. గాంధీజీ తరఫున ఆయన సంతకం పెట్టిన ఒక ఉత్తరం కూడా మనకు లభ్యమవుతోంది. అదే సమయంలో ఆయన తన చదువును కొనసాగించే ప్రయత్నం కూడా చేశాడు. చదువుకోసం వేరే పాఠశాలలో చేరే అవకాశం లేదు కాబట్టి గాంధీజీనే ఇంటిదగ్గర చదువు చెప్తూండేవారు.

# 3. హరిలాల్ ఇల్లు వదలిపెట్టాడు

**గాం**ధీజీ ఇంగ్లాండులో ఉన్నప్పుడు ఆయన స్నేహితుడు డా. ప్రాణ్‌జీవన్‌దాస్ మెహతా కూడా అక్కడున్నాడు. ఫీనిక్స్ ఆశ్రమం నుంచి ఒకరికీ, గాంధీజీ పిల్లల్లో ఒకరికీ ఇంగ్లండులో చదువుకోడానికయ్యే ఖర్చు తాను భరిస్తానని ఆయన ముందుకొచ్చాడు. అయితే అందులో రెండవ వాగ్దానం పట్ల గాంధీజీకి ఇష్టం లేకపోయింది. అయితే ఆయన ఫలానా పిల్లవాడనే పేరు చెప్పకుండా ఫీనిక్స్ ఆశ్రమంలో ఉండే ఏ పిల్లవాడికైనా ఇంగ్లాండులో చదువుకునే అవకాశమివ్వాలని కోరుకున్నాడు. ఒకవేళ ఆ అవకాశం తన కొడుకు మణిలాల్‌కి లభించినా తాను దానికి అడ్డుచెప్పనన్నాడు.

డా. మెహతా గాంధీజీ షరతులకి తలొగ్గాడు. గాంధీజీ తన మేనల్లుడు ఛగన్‌లాల్‌ని ఎంపికచేసి ఆ సంగతి డా. మెహతా[1]కు తెలియజేశాడు. ఆ సమయంలో హెన్రీ పోలక్ దక్షిణాఫ్రికా ఉద్యమం గురించి భారతదేశంలో ప్రచారం చేస్తూ ఉన్నాడు. గాంధీజీ ఆదేశాల ప్రకారం ఛగన్‌లాల్ ముందు భారతదేశానికి వెళ్లి పోలక్‌తోపాటు కొంతకాలం దేశమంతా పర్యటించాడు. అప్పుడతడు 1910 జూన్ 1న భారతదేశం విడిచిపెట్టి ఇంగ్లాండు వెళ్లాడు.[2]

ఈ విషయాలు గురించి హరిలాల్‌కి తెలుసోలేదో మనకి తెలియదు. అయితే గాంధీజీ ఇంగ్లాండులో ఉన్నప్పుడు హరిలాల్ దక్షిణాఫ్రికాలో జైళ్లకి వస్తూపోతూ ఉన్న రోజుల్లోనే అంటే 1909లోనే అతడికీ, గాంధీజీకీ మధ్య అపార్థబీజాలు నాటుకున్నాయని మనం భావించవచ్చు.

ఛగన్‌లాల్ భారతదేశం వెళ్లడం కోసం దక్షిణాఫ్రికా వదలిపెట్టేటప్పటికి హరిలాల్ జైలు నుంచి విడుదలై ఉన్నాడు. ఛగన్‌లాల్ ప్రయాణం గురించి అతడికి తెలిసే ఉంటుంది. అయితే ఆ ఏర్పాట్లు గురించిన అన్ని వివరాలు అతడికి తెలియకపోయి ఉండవచ్చు. అతడు దక్షిణాఫ్రికా పోరాటంలో పూర్తిగా లీనమైపోయిఉన్నాడు. మణిలాల్ కోలుకోగానే హరిలాల్ మళ్లీ ట్రాన్స్‌వాల్‌లో ప్రవేశించాడు. దాంతో 1909 నవంబరు

# 4. అహ్మదాబాదులో చదువు

ఎవరికీ చెప్పకుండా హరిలాల్ జొహన్నస్ బర్గ్ వదలిపెట్టిన తరువాత జోసెఫ్ రాయప్పన్ గాంధీజీని కలిశాడు. ఆ సమావేశం హరిలాలే ఏర్పాటుచేశాడు. భారతదేశం చేరుకున్న తరువాత హరిలాల్ పంజాబ్‌లో ఎక్కడో ఒకచోట విద్యాభ్యాసం చేయాలను కుంటున్నాడని రాయప్పన్ గాంధీజీకి విన్నవించాడు. హరిలాల్‌కి పంజాబ్ గురించి ఏమీ తెలియదు కదా అని గాంధీజీ సందేహం వెలిబుచ్చాడు. ఒకవేళ చదువుకోసమే హరిలాల్ భారతదేశానికి తిరిగి వెళ్లేటట్లయితే అతడు అహ్మదాబాదులోనే చదువుకోవడం మంచిదని గాంధీజీ సూచించాడు. హరిలాల్ ముంబాయికి చేరుకున్నాక అతడు ముంబయిలో ఏదోఒక వ్యాపారతరగతిలో చేరడం మంచిదని రేవాశంకర్‌భాయ్ సలహా ఇచ్చాడు. దావార్ వాణిజ్యకళాశాల వివరాలు కూడా సేకరించాడు. కానీ గాంధీజీకి ఆ ఆలోచన నచ్చలేదు. హరిలాల్ రంగూన్ వెళ్లి చదువుకుంటే మంచిదేమోనని డా. ప్రాణ్‌జీవన్‌దాస్ మెహతా సూచించాడు. కానీ ఆ ఆలోచన కూడా గాంధీకి నచ్చలేదు. హరిలాల్ ఎవరిమీదా ఆధారపడకుండా స్వతంత్రంగా ఉంటూ చదువుకోవడం మంచిదన్నట్టుగా గాంధీజీ అభిప్రాయపడ్డారు. అందువల్ల అతడు భారతదేశంలోనే చదువుకోవడం మంచిదనీ, ఒకవేళ అది విసుగనిపిస్తే రంగూన్ కానీ, దక్షిణాఫ్రికా కానీ వెళ్లవచ్చు. తన కొడుకు ముంబయిలో ఉండి చదువుకోవాలన్న ఆలోచన మాత్రం ఆయనకు నచ్చలేదు.

భారతదేశం చేరుకున్నాక కూడా హరిలాల్ కోపమూ, దుఃఖమూ చల్లారలేదు. తాను భారతదేశం చేరుకున్నట్టు అతడు బహుశా గాంధీజీకి రాసి ఉండకపోవచ్చు. రాసినా కూడా ఆ వార్త గాంధీజీకి చేరకపోయి ఉండవచ్చు. భారతదేశం చేరుకున్నాక, హరిలాల్ ఛగన్‌లాల్ గాంధీని కలిశాడు. 1911 జూలై ఉత్తరార్ధంలో ఛగన్‌లాల్ దక్షిణాఫ్రికా చేరుకున్నాడు. అతడే గాంధీజీకి హరిలాల్ గురించిన వార్తలు చేరవేశాడు.

ఏమైతేనేం హరిలాల్ చివరికి అహ్మదాబాద్ చేరుకుని అక్కడ న్యూ ఇంగ్లీషు స్కూల్లో[1] చేరాడు. మెట్రిక్యులేషన్ పరీక్షకి హాజరవ్వాలని అనుకున్నాడు. ముంబయిలో